




19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 8




# సాంకేతికతనే ఆయుధంగా పర్యవేక్షణ

- ఏ.ఐ.డ్రోన్, సి.సి.కెమెరాల ద్వారా భవానిల రద్దీ పరిశీలన
- ఫేసియల్ రికగ్నైజెషన్ కెమెరాల ద్వారా పాత నేరస్థుల కదలికలపై నిఘా

ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ : భవాని దీక్షల విరమణ కార్యక్రమ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను ఆయుధంగా చేసుకుని పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశారు. మిగతా 2లో

# పక్కదారి పడితే...

## కఠిన చర్యలు తప్పవు

- అత్యంత పారదర్శకంగా పీడీఎస్‌ను అమలుచేయాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) అమలుకు సంబంధించి విస్తృత తనిఖీలు నిర్వహించాలని.. ఎక్కడైనా పక్కదారి పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ హెచ్చరించారు. జేసీ ఇలక్కియ శుక్రవారం ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరు, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వను అరికట్టే విషయాలపై జిల్లా పౌర సరఫరా శాఖ సిబ్బంది, రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమన్వయ శాఖల అధికారుల బృందాలు బోర్డర్ చెక్ పోస్ట్ కు వచ్చే వాహనాలు, కోళ్ల ఫారాలు, చేపల చెరువులను విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పంపిణీ 2

# ఆర్‌టీసీ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- స్త్రీ శక్తి విజయంలో మీ పాత్ర మరువలేం
- రాష్ట్ర ప్రజా రవాణా సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** ప్రజా రవాణా సంస్థ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తున్నామని.. కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, దశల వారీగా ప్రతి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అమల్లో అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సహకారం మరువలేనిదని రాష్ట్ర ప్రజా రవాణా సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) రాష్ట్ర ద్వితీయ మహాసభలకు ప్రజా రవాణా సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ ఆర్‌టీసీ రథ చక్రాలను ప్రగతి పథంలో పరుగులు పెట్టించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్మికుల కృషి, సహకారం లేనిదే రవాణా వ్యవస్థ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి అని అన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఆర్‌టీసీని పరిరక్షించేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో అడుగులు వేస్తోందన్నారు. ఆర్‌టీసీని పరిరక్షించడం మిగతా 2లో...




(మొదటిపేజీ తరువాయి)

## సాంకేతికతనే ఆయుధంగా పర్యవేక్షణ

ఈ నేపథ్యంలో శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవానీ దీక్షా విరమణ బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి సి.సి.కెమెరాల ద్వారా స్నాన ఘాట్‌లను, క్యూలైన్స్, పార్కింగ్ ప్రదేశాలను, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి బందోబస్త్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ట్రాఫిక్ పరంగా ఎక్కడా అవంతరాలు ఏర్పడకుండా అస్త్రం యాప్ ద్వారా పర్యవేక్షిస్తూ భవానీలు వారి వాహనాలను నిర్ణిత ప్రదేశాలాలో పార్కింగ్ చేసుకునే విధంగా ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పర్యవెక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ డి.సి.పి.కి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఏ.ఐ. డ్రో న్ కెమెరాల ద్వారా గిరిప్రదక్షణ ఏరియాలలోని రద్దీని పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫేసియల్ రికగ్నైజెషన్ కెమెరాల ద్వారా టెంపుల్ పరిసర ప్రాంతాలలో పాత నేరస్థుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసి పాత నేరస్థులను గుర్తించిన వెంటనే కంట్రోల్ రూం నుండి ఆ ఏరియాలోని క్రైమ్ సిబ్బందికి ఫోటోలను పంపి సదరు వ్యక్తులను అదుపులోనికి విచారించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. భవానీ భక్తుల దర్శనము ఎంత సమయం పడుతుంది అనే విషయం ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సచివాలయ మహిళా పోలీస్ వారికి పలు సూచనలు చేశారు. అనంతరం హోమగుండాలను, విరుముడి స్టాల్స్, ప్రసాదం కౌంటర్లను పరిశీలిస్తూ అధికారులను, సిబ్బందిని తగు సూచనలిస్తూ అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు లక్ష్మి నారాయణ, షిరీన్ బేగం, కృష్ణ ప్రసన్న, ఆనంద్ బాబు, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలాక్కియా, ఇతర అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్. ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవు

చేసే బియ్యాన్ని వినియోగిస్తే 6ఏ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని అందరు ఎల్‌పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించి గ్యాస్ పంపిణీ తీరుపై సమీక్షించారు. గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన డెలివరీ బాయ్స్ వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడటం ముఖ్యమన్నారు. గ్యాస్ ధర కంటే ఎక్కువ మొత్తం వసూలు చేసినట్లు తేలితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ ఇలక్కియ స్పష్టం చేశారు.

## మంత్రి వాసంశెట్టిని కలిసిన అవనిగడ్డ నాయకులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** నూతనంగా నియమితులైన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి) కర్రా సుధాకర్, అవనిగడ్డ రాజశేఖర స్వామి దేవస్థానం చైర్మన్ ఘంటశాల రాజమోహన రావులు శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అవనిగడ్డ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు సమక్షంలో విజయవాడలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలసి తమ నియామకాలకు సహకరించినందుకు మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి,కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు,పర్చూరి దుర్గాప్రసాద్,బండే రాఘవ, అడపా శ్రీను,మేడికొండ విజయ్,కోట సాయి,ముళ్లపూడి శ్రీనివాసరావు, కొండవీటి గోవిందు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పార్థసారధిని కలిసిన బంగారుబాబు
## కుంభాభిషేక కార్యక్రమానికి ఆహ్వానం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని చల్లపల్లి మండలం పాగోలు ఎంపీటీసీ, కైవల్యాశ్రమ చలాచల బోధోపదేశ మందిరం ట్రస్ట్ ట్రస్టీ మేకా బంగారుబాబు కలుసుకున్నారు. ఈనెల 17, 18, 19 తేదీల్లో పాగోలులోని కైవల్యాశ్రమ మందిర ప్రాంగణంలో గురుస్థానమున జరిగే కుంభాభిషేకం కార్యక్రమానికి మంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు ఉన్నారు.

# ఆర్‌టీసీ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం



(మొదటిపేజీ తరువాయి)

ఎంత ముఖ్యమో దాన్ని నడిపించే కార్మికుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఆర్‌టీసీని బలోపేతం చేయడంలో కార్మికుల సూచనలు, సలహాలు మేరకు ముందుకెళ్తున్నామని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ప్రధాన డిమాండ్లను దశల వారీగా పరిష్కరిస్తామని, దీంట్లో మరో ఆలోచనకు తావులేదని నారాయణ భరోసానిచ్చారు. ఎండీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎన్‌ఎంయూఏ నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్మికుల సమస్యలు తమ కంటే నాయకులకే ముందు తెలుస్తాయని.. వారు మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతోందన్నార. ఆర్‌టీసీ కార్మికులను కార్మికులుగా కాకుండా ఉద్యోగులుగా పిలవడాన్నే ఇష్టపడతానన్నారు. ఉద్యో గుల గత బకాయిలు (ఎరియర్స్) వస్తాయో రావో అన్న అపోహను పారద్రోలి నేడు వాటిని చెల్లిస్తున్న ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనన్నారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే ఆర్‌టీసీ ఉద్యోగులకు కూడా పీఆర్‌సీ అమలుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ స్టాఫ్ అందిస్తున్న కృషి పట్ల ముఖ్యమంత్రి ఎంతో సంతృప్తిగా ఉన్నారన్నారు. గతేడాదితో పోల్చితే రాష్ట్ర వ్యాప్తంగా ఘోర రహదారి ప్రమాదాలు ఏడు శాతం పెరగ్గా.. ఆర్‌టీసీ విష యంలో తొమ్మిది శాతం తగ్గాయని.. ఆర్‌టీసీ ప్రయాణం ఎంత సురక్షితమైం దో ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. ఆర్‌టీసీ ప్రయాణికుల్లో నమ్మకం కల్పించిందన్నారు. కార్మికులు, డ్రైవర్లకు ప్రమాద బీమాను అమలుచేసి ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయలు, సహజ మరణం అయితే రూ. 10 లక్షలు బీమా అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఉద్యోగుల సమస్య లను పరిష్కరించేందుకు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే చర్యలు తీసుకుంటు న్నారన్నారు. ఇటీవల ఆర్‌టీసీ ఉద్యోగులకు కూడా ఈహెచ్‌ఎస్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్‌టీసీ ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించడంలో తాను ఎప్పుడూ సిద్దంగా ఉంటానని పేర్కొన్నారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ఏపీ పీటీడీ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు, పదవీ విరమణ, మరణిం చిన ఉద్యోగుల కుటుంబాలకు టర్మినల్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ చెల్లింపు, పీఆర్‌సీ అమలు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, మహిళలకు శిశు సంరక్షణ సెలవులు తదితర సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఉద్యోగ సంఘాల జేఏసీ కృషిచేస్తుందన్నారు. ఆర్‌టీసీ ఉద్యో గులకు కూడా ఈహెచ్‌ఎస్ పథకాన్ని అమలుచేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఏపీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీవీ రమణారెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి సంఘం రాజీలేని పోరా టం చేస్తున్న ఫలితంగా ప్రభుత్వం నుంచి ఒక్కో సమస్యనూ పరిష్కరించుకో గలుగుతున్నామన్నారు. కార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎండీ ద్వారకా తిరుమలరావు వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెడుతున్నారని తెలిపారు. ఏపీ జేఏసీ సహకారంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరరక్షణకు నిత్యం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కృషిచేస్తుందన్నారు. గతంలో ఏపీఎస్ ఆర్‌టీసీ సర్వీసు నిబంధనలను ప్రజా రవాణా శాఖలో కొనసాగించడంతో పాటు మరో 23 అంశాలపై తీర్మానాలు చేసి, ప్రభుత్వానికి సమర్పిస్తున్నామన్నారు. ఎన్‌ఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు రాష్ట్ర సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నది ఎన్‌ఎంయూఏ అసోసియేషన్ మాత్రమేనన్నారు. సంఘానికి మద్దతిస్తున్న ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు, ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఏపీ ఆర్‌టీసీ జోనల్ ఛైర్మన్లు రెడ్డి అప్పలనాయుడు, ఎస్.సురేష్‌రెడ్డి, పి.నాగరాజు, డి.దొర, వివిధ జిల్లాల ఎన్‌ఎంయూ కార్యవర్గ సభ్యులు, మహిళా నాయకులు, ఆర్‌టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# శరవేగంగా రూపుదిద్దుకుంటున్న సొసైటీ, పంచాయతీ భవనాలు

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల శ్రీరాంపురం గ్రామంలో ఇటీవల ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ , మరియు కేడిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురాం లచే శంకుస్థాపన చేయబడిన 40 లక్షల వ్యయంతో సొసైటీ భవనము, మరియు 32 లక్షల వ్యయంతో పంచాయతీ భవనాలు, శరవేగంగా రూపుదిద్దుకుంటున్నాయి, 15 రోజులు వ్యవధిలోనే ఈ భవనాలను ఫౌండేషన్ పనులు పూర్తి అయినవి అని పిఏసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల కేసిబాబు అన్నారు. ఈ భవనాలను సంక్రాంతి పండుగ లోపు పూర్తిచేయాలని లక్ష్యంతో పనులను శరవేగంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ భవన నిర్మాణానికి కావలసిన నిధులను సమకూర్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు, కేడీసీసీ బి చైర్మన్ నెట్టెం రఘురాంకు, ఈ భవనాలకు కావలసిన స్థలాన్ని ఇచ్చిన దాతలకు, ఇంతటి మహోత్తరమైన కార్యానికి శ్రీకారం చుట్టి, పట్టుదలతో గ్రామానికి కావలసిన ఏ పని అయినా సాధించగలిగిన పిఏసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల కేసిబాబుకు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.



# కండ్ల కలకను అశ్రద్ధ చేయవద్దు : డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి

**నాగాయలంక డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామంలో సోర్లగొంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రదీప్ కుమార్ కొడాలి సంచార వైద్య చికిత్స కేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి 70 మంది నీ పరీక్షించి గ్రామంలోని బిపి షుగర్ థైరాయిడ్ జ్వరములు, శ్వాశ కోశ వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి, రాలేని వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కండ్ల కళకళను అశ్రద్ధ చేయవద్దని హితవు పలికారు.కండ్లకలక అంటే కంటిలోని తెల్లటి భాగాన్ని కప్పి ఉంచే పలచని పోర వాపు లేదా ఇన్ఫెక్షన్. ఇది వైరస్ బ్యాక్టీరియా ఎలర్జీలు లేదా రసాయనాలు వల్ల వస్తుంది కళ్ళు ఎరగా మారడం నీరు కారడం దురద మంట, మసకభారడం దీని ప్రధాన లక్షణాలు ఇది అంటూ వ్యాధి కాబట్టి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,కళ్ళను తాకకపోవటం,చాలా ముఖ్యం. కారణాలు:- వైరల్ (వైరస్) సాధారణ జలుబు వంటి వైరస్ వల్ల వస్తుంది (అంటువ్యాధి) బ్యాక్టీరియల్ (బ్యాక్టీరియా): బ్యాక్టీరియా వల్ల వస్తుంది (అంటువ్యాధి) అలర్జీ: పుప్పడి దూళీ పెంపుడు జంతువుల వెంట్రుకల వల్ల వచ్చే అలర్జీలు దుమ్ము పొగ కాంటాక్ట్ లెన్స్. లక్షణాలు:- కళ్ళు ఎర్రబడడం లేదా గులాబీ రంగులోకి మారడం దురద మంట నీరు కారడం లేదా జిగట స్రావం కళ్ళు తెరుచుకోలేకపోవడం (ముఖ్యంగా ఉదయం)ప్రకాశవంతమైన కాంతిని చూడ లేకపోవడం (ఫోటో ఫోబియా)నివారణ, చికిత్స:- పరిశుభ్రత,కళ్ళను తరచుగా తాకవద్దు చేతులు శుభ్రంగా కడుక్కోండి, కంటి చుక్కలు:- వైద్యులు సూచించిన యాంటీ వైరల్ యాంటీబయాటిక్ లేదా యాంటీ అలర్జిక్ చుక్కలు వాడాలి పలుచటి గుడ్డను చల్లటి నీటిలో ముంచి



కళ్లపై ఉంచడం అలర్జీలు నివారించడం: అలర్జీ కారణాలకు దూరంగా ఉండాలి ముఖ్య గమనిక కండ్లకలక (కళ్ళు కలిగితే)వస్తే చెయ్యకూడనివి: సొంత వైద్యం చేసుకోరాదు ఇతరులకు కరచాలనం ఇవ్వరాదు. వాడిన టవల్స్ కర్చీఫ్స్ ఇతరులకు ఇవ్వరాదు. లక్షణాలు ఉన్న పిల్లలను స్కూలుకి పంపరాదు. చేయవలసినవి తరచుగా చేతులను శుభ్రం చేసుకోవాలి కళ్లద్దాలు పెట్టుకోవాలి ఇతరులకు దూరంగా ఉండాలి కళ్ళు కలిగితే సరైన కారణాన్ని తెలుసుకోవడానికి, చికిత్స కోసం కంటి వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యమని మెడికల్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వరం ఎమ్ ఎల్ హెచ్ పి వి సంధ్య శ్రీ ఏఎన్ఎం కే.కుమారి ఆశా కార్యకర్తలు బి లక్ష్మి కే సుజాత సంచార చికిత్స వాహనం డేటా ఎంట్రీ ఆపరేటర్ బి. గంగాభవాని, పైలట్ ఎం వీరబాబు తదితరులు పాల్గొని కండ్ల కళక నివారణకు పాటించవలసిన విషయాలను గ్రామస్తులకు వివరించినారు.

# గ్రావిటీ ఏఐ సిరీస్ ఎయిర్ కండిషనర్లను ఆవిష్కరించిన హైయర్ ఇండియా




**విజయవాడ మేజర్ న్యూస్ :** వరుసగా 16 ఏళ్లు నెంబర్ వన్ అప్లయన్సెస్ బ్రాండ్ గా పేరుతెచ్చుకున్న హైయర్ అప్లయెన్సెస్ ఇండియా ఇవాళ గ్రేటర్ నోయిడాలో జరిగిన కార్యక్రమంలో ఏఐ ఫర్ ఎయిర్' కార్యక్రమంలో తన అద్భుతమైన గ్రావిటీ ఏఐ సిరీస్ ఎయిర్ కండిషనర్‌లను ఆవిష్కరించిందని హైయర్ అప్లయన్సెస్ ఇండియా ప్రాంతీయ ప్రతినిధి ఎన్ ఎస్ సతీష్ తెలిపారు. ఈ సరికొత్త లైనప్ ఏఐ ఎట్మాక్స్ ద్వారా మరింత శక్తిని పొందుతుంది. అంతేకాకుండా ఇది ఇప్పటివరకు బ్రాండ్ యొక్క అత్యంత ప్రీమియం, ఏఐ ఇంటిగ్రేటెడ్ ఏసీ సిరీస్ గా పేరు తెచ్చుకుందన్నారు. ఇది భారతదేశంలో ఇంటెలిజెంట్ కూలింగ్‌కు ఒక బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేసిందని, ఎయిర్ కోసం ఏఐ మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఏఐ ఎట్మాక్స్ పవర్ మేనేజర్‌తో పొదుపు, ఏఐ ఎట్మాక్స్ న్యూరోతో సౌకర్యం, ఏఐ ఎట్మాక్స్ ఆటో క్లీన్‌తో సేవ కోసం భారతీయ గృహాలకు ఎయిర్ కండిషనింగ్‌ను స్మార్ట్‌గా, మరింత సమర్థవంతంగా, సులభంగా మారుస్తుందన్నారు. కొత్త హైయర్ గ్రావిటీ ఏఐ సిరీస్ ఏసీలు తదుపరి తరం లక్షణాల యొక్క శక్తివంతమైన సూట్‌ను అందిస్తాయన్నారు. వీటిలో ఏ ఐ క్లైమేట్ కంట్రోల్ 2.0 కూడా ఉందని, ఇది వినియోగదారు సౌకర్య నమూనాలను వ్యక్తిగతీకరిస్తుందని చెప్పారు. అంతేకాకుండా ఇండోర్, అవుట్‌డోర్ పరిస్థితుల ఆధారంగా రియల్ టైమ్‌లో పనితీరును సర్దుబాటు చేస్తుంది. తద్వారా డైనమిక్ ఎన్విరాన్‌మెంటల్ అడాప్టేషన్ ద్వారా పూర్తి చేయబడిన కూలింగ్ ను అందిస్తుందన్నారు. గ్రావిటీ ఏఐ సిరీస్‌తో హైయర్ ఏసీ భారతదేశంలో ఆటో క్లీన్ అవుట్‌డోర్ టెక్నాలజీని అందించే మొట్టమొదటి బ్రాండ్‌గా అవతరించిందని వివరించారు.

# సరికొత్త షోలు, ఎపిసోడ్‌లుతో వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ప్రత్యేక కార్యక్రమాలు










**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ టెలివిజన్ నెట్వర్క్ ఛానల్ వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ కార్టూన్ నెట్‌వర్క్, పీఓజీఓ ఛానల్స్ అద్భుతమైన కథనాలు ప్రత్యేక షోలు, ఎపిసోడ్ తదితర విభిన్న కార్యక్రమాలతో 2025 సంవత్సరంలో వీక్షకుల ముందుకు వచ్చినట్టు వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ప్రతినిధి తెలిపారు. ఏడాది ముగియున్న సందర్భంలో మాట్లాడుతూ క్రిస్మస్ సహా వరుసగా పండుగ వాతావరణం నెలకొనడంతో పిల్లలు, కుటుంబాలు కోసం డిస్కవరీ కిడ్స్ లోని అభిమానుల అభిమానాల యొక్క తాజా ఎపిసోడ్‌లతో పాటు కొత్త షోలను విడుదల చేస్తున్నాయన్నారు. కార్టూన్ నెట్‌వర్క్ లో ఓం నోమ్ స్టోరీస్ అరంగేట్రం క్రిస్మస్ ఉత్సాహానికి తోడు, కార్టూన్ నెట్‌వర్క్ తన కొత్త షో ఓం నోమ్ స్టోరీస్‌ను ప్రారంభించడంతో అభిమానులందరికీ వినోద సీజన్‌ను ప్రారంభించనుందన్నారు. ఇది డిసెంబర్ 15న ప్రీమియర్ అవుతుందన్నారు. అదేవిధంగా పెయిజీఓ లో సూపర్ చార్జ్ ఫన్ సీజన్ పీఓజీఓ కొత్త కామెడీ షో ఓమి నంబర్ వన్ ప్రారంభంతో సంవత్సరాంతపు ఉత్సాహాన్ని తెస్తుందన్నారు. ఓమి నెంబర్ వన్ వీక్షకులకు హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో అందుబాటులో ఉంటుందన్నారు. డిస్కవరీ కిడ్స్ టిటూతో పండుగ వినోదాన్ని అందిస్తుందని డిసెంబర్ 25 నుండి డిసెంబర్ 31 వరకు ప్రతిరోజూ ఉంటుందన్నారు.

కార్టూన్ నెట్‌వర్క్, పీఓజీఓ తో క్రిస్మస్ వీక్ అద్భుతంగా ఉండబోతుందని, పండుగ ఉత్సాహానికి తోడు, కార్టూన్ నెట్‌వర్క్ డిసెంబర్ 25 నుండి జనవరి 2 వరకు ఉదయం 11:30 గంటలకు టీన్ టైటాన్స్ గో యొక్క సరికొత్త ఎపిసోడ్‌లను విడుదల చేస్తోందన్నారు. మరోవైపు పీఓజీఓ ప్రత్యేక టెలిఫీచర్లు, క్రాస్‌ఓవర్ల శ్రేణిని ప్రదర్శిస్తోందని చెప్పారు. కార్టూన్ నెట్‌వర్క్, డిస్కవరీ కిడ్స్ లోని ఈ ఉత్తేజకరమైన కొత్త రిలీజ్ లు, కొత్త ఎపిసోడ్‌లు, సంవత్సరాంతపు ప్రత్యేక కార్యక్రమాలతో, పిల్లలు, కుటుంబాలు కొత్త కథలు, సరదా పాత్రలు, కలిసి పండుగ సమయంతో నిండిన ఆనందకరమైన సెలవు సీజన్ కోసం ఎదురు చూడవచ్చు అని తెలిపారు.

### ఎమర్జింగ్ థర్మోనానో ఏఐ ఇన్నోవేషన్స్‌పై
# ప్రీమియర్ గ్లోబల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహణకు సిద్ధమైన కెఎల్




**విజయవాడ, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** కేఎల్‌ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, సస్టైనబుల్ ఫ్యూచర్ ఎనర్జీ డివైసెస్ కోసం ఉద్భవిస్తున్న థర్మోనా నో ఏఐ పై అంతర్జాతీయ సదస్సు (ఐసెట్‌నై-2025)ను నిర్వహించడానికి సిద్ధమైంది. 2025 డిసెంబర్ 29 నుండి 31 వరకు జరగనున్న ఈ కాన్ఫరెన్స్, థర్మల్ సైన్సెస్, నానోటెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ ఎనర్జీ రంగాల్లో అగ్రగామి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. భవిష్యత్తులో సుజ్ఞాన, పర్యావరణ-హిత ఎనర్జీ టెక్నాలజీలను ముందుకు నడిపే వినూత్న ఆలోచనల మార్పిడికి ఈ వేదిక ఒక కీలక ప్లాట్‌ఫారమ్‌గా నిలుస్తుంది. అధునాతన నానోమెటీరియల్స్, ఎనర్జీ స్టోరేజ్ & కన్వర్షన్, ఏఐ, క్వాంటం టెక్నాలజీస్, స్మార్ట్ ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, బయోలాజికల్, కెమికల్ సైన్సెస్‌లో నానోటెక్నాలజీ వంటి అంశాలను ఈ సదస్సు ప్రధానంగా చర్చిస్తుంది. ఇది ఇంటర్‌డిసిప్లినరీ పరిశోధనను వేగవంతం చేయడంతో పాటు బలమైన అకాడమిక్-ఇండస్ట్రీ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఐసెట్‌నై-2025లో ఐఐటి మద్రాస్, ఖతార్ యూనివర్సిటీ, ఐఐఐటీడీఎం కర్నూలు, బీయూఈటీ ఢాకా, ఏఆర్సీఐ హైదరాబాద్, ఇతర ప్రముఖ సంస్థల నిపుణులు పాల్గొననున్నారు. వీరి సెషన్లు నానోమెటీరియల్స్, రిన్యువబుల్ ఎనర్జీ సిస్టమ్స్, ఇంటెలిజెంట్ ఎలక్ట్రానిక్స్, హెల్త్‌కేర్, కెమికల్ సైన్సెస్‌లో నానోస్థాయి అనువర్తనాలపై తాజా ఆవిష్కరణలను వెలుగులోకి తెస్తాయి. యూనివర్సిటీ యొక్క దూరదృష్టిని ప్రతిబింబిస్తూ "థర్మల్ సైన్స్, నానోటెక్నాలజీ, ఏఐ లోని పురోగతులను ఏకం చేస్తూ, సస్టైనబుల్ ఎనర్జీ భవిష్యత్తును పునర్వ్యాఖ్యానించే దిశగా ఐసెట్‌నై-2025 ఒక సమగ్ర సహకార అడుగు."కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎర్. కోనేరు సత్యనారాయణ తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యావేత్తలను ఈ ప్రతిష్ఠాత్మక సదస్సులో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నారు. పూర్తి పేపర్ సమర్పణకు చివరి తేదీ 2025 డిసెంబర్ 15. రిజిస్ట్రేషన్లు, పేపర్ సమర్పణలు లేదా ఇతర సదస్సుకు సంబంధించిన వివరాల కోసం కన్వీనర్ డా. ఎస్. శణ్ముగన్‌ను సంప్రదించవచ్చు లేదా icetnai2025@kluniversity.inకు మెయిల్ చేయవచ్చు. కేఎల్‌ఈఎఫ్ నిర్వహిస్తున్న ఐసెట్‌నై-2025, శుభ్రమైన, స్మార్ట్, సస్టైనబుల్ ఎనర్జీ భవిష్యత్తు వైపు ప్రపంచాన్ని ముందుకు నడిపే చారిత్రాత్మక కార్యక్రమంగా నిలబడనుంది.



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు గన్నవరం మొత్తం ఏరియా, మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, స్లేట్ స్కూల్, గొల్లనపల్లి, బిబి గూడెం, పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపారగూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజ్ పాలెం, గ్రామాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు. వ్యవసాయ కరెంటు ఉదయం 5 గంటల నుంచి 09:00 వరకు తదుపరి 01:00 నుంచి సాయంత్రం 06:00 గంటల వరకు ఉంటుంది అని గమనించగలరు.

## నూతన ఇన్నోవేషన్ విజన్‌ను ఆవిష్కరించిన సామ్‌సంగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, పవరింగ్ ఇన్నోవేషన్ ఫర్ ఇండియా అనే ఒక నూతన వ్యూహాత్మక దార్శనికతను ఆవిష్కరించింది. ఇది దేశంలో తన తదుపరి వృద్ధి దశలో ప్రజలు కేంద్ర బిందువుగా ఉండే ఆవిష్కరణలు, భారతీయ ప్రతిభ, భారత దేశ నేతృత్వంలోని ఉత్పత్తి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది. భారతదేశంలో తన 30 ఏళ్ల కార్యకలాపాలను సామ్‌సంగ్ గుర్తుచేసుకుంటోంది. భారతదేశ డిజిటల్ పరివర్తన, మేక్ ఇన్ ఇండియా తయారీ ఆశయాలు, ఆవిష్కరణ-ఆధారిత ఆర్థిక వృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వామిగా తన నిబద్ధతను ఈ కొత్త దృక్పథం బలోపేతం చేస్తుందని సామ్‌సంగ్ తెలిపింది. 1995లో భారతదేశంలోకి ప్రవేశించి నప్పటి నుండి, గృహ వినోదాన్ని పునర్నిర్వచించే టెలివిజన్‌లను ప్రవేశపెట్టడం నుండి నోయిడాలో ప్రపంచంలోనే అతి పెద్ద మొబైల్ తయారీ సౌకర్యాలలో ఒకదాన్ని స్థాపించడం మొదలుకొని ఇప్పుడు తన ప్రపంచ పర్యావరణ వ్యవస్థకు శక్తిని చ్చేలా భారతదేశంలో నిర్మించిన ఆవిష్కరణలను నడిపించడం వరకు సామ్‌సంగ్ విస్తరించింది. రూ. 1.11 లక్షల కోట్ల ఆదాయంతో, సామ్‌సంగ్ భారతదేశంలో నిజమైన ఎండ్-టు-ఎండ్ ఏఐ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉన్న ఏకైక బ్రాండ్. ఇది స్మార్ట్‌థింగ్స్ ద్వారా గెలాక్సీ ఏఐ, బెస్పోక్ ఏఐ, విజన్ ఏఐలను ఒకచోట చేర్చుతుందని సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సీఈఓ జేబీ పార్క్ పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కృష్ణలంక, మేజర్ న్యూస్:** శనివారం ఉదయం 8:00 గంటల నుండి 11.00 గంటల వరకూ కృష్ణలంక సెక్షన్, 33 కె వి / 11 కెవి పిఎస్ఆర్ ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో, 11 కెవి సుబ్బరాయ నగర్ ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, మైంటెనెన్సు నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఏపీసీపీడీసీయల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి. రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు ఎఫ్ బివో కృష్ణలంక ఏఈ ఎం. రవికుమార్ తెలియజేశారు.

**విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు :** 11కెవి సుబ్బరాయ నగర్ ఫీడర్ పరిధిలో :- సుబ్బరాయ నగర్, కల్పనా ప్రింట్ రోడ్, లాల్ బహదూర్ వీధి, పచ్చ మేడ బజారు, బీచ్ రోడ్డు, ఆర్చ్ రోడ్డు, గుంటూరు వారి వీధి, పోలీసు రామయ్య వీధి, బియ్యపు కోట్ల బజారు, రామకృష్ణ వీధి ఆయా తదితర ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని తెలియజేయడమైనది. కావున ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కృష్ణలంక ఏఈ ఎం. రవికుమార్ తెలిపారు.

## నేడు జంక్షన్ పరిసర గ్రామాల్లో విద్యుత్ షట్‌డౌన్

**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** 33/11 కే.వి. హనుమాన్ జంక్షన్ విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహణ మరమ్మత్తు పనుల కారణంగా రేపు శనివారం (13-12-2025) ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. బాపులపాడు, పెరికీడు, శేరి నరసన్నపాలెం, ముందడుగు, సీతారాంపురం గ్రామాలకు ఈ షట్‌డౌన్ అమలులో ఉండనుందని పేర్కొన్నారు. నిర్వహణ పనుల సమయంలో గృహ, వాణిజ్య, వ్యవసాయ వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి. శ్రీనివాసరావు కోరారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన సన్నిధిలో అనగాష్టమి వ్రతాలు



**నాగాయలంక డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయములో సమూహిక అనఘాష్టమి వ్రతములు అత్యంత వైభవంగా జరిగితివి. స్వామివారి ప్రధాన కలశం గురుదత్త స్వామి వారి ప్రతిమను ప్రధాన వీధులగుండా నామస్మరణతో ఊరేగింపుగా విచ్చేసి దేవస్థాన ప్రాంగణ సన్నిధికి చేరితిరి. స్వామివారి ప్రధాన కలశం వద్ద వేమూరి రవి,పావని దంపతులు శనగపల్లి వెంకట్రావు నేతృత్వంలో పూజా కార్యక్రమాలు చేయించినారు ఈ కార్యక్రమానికి స్కాల ర్స్ స్కూల్ విద్యార్థులు, విద్యా భారతి స్కూల్ విద్యార్థులు భక్తులు అందరూ కలిసి 200 మంది సమూహిక అనఘాష్టమి వ్రతం నిర్వహించినారు. కార్యక్రమాలు చిట్టా రామలింగేశ్వరరావు చుండూరు.సత్యనారాయణ చిట్టా.శేఖర్ చిట్టా.వాణి, ఆర్యవైశ్య ప్రముఖులు చిట్టా సాంబశివరావు శివ నాగేశ్వరరావు వీర అన్నపూర్ణయ్య మానేపల్లి శ్రీనివాసరావు పొన్నూరు దిలీప్ బాలకృష్ణ తదితరులు కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం భక్తిశ్రద్ధలతో అనగాష్టమి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, స్వామివారి వ్రత కార్యక్రమం నిర్వహించిన భక్తులకు పూజా కార్యక్రమంలో పాల్గొని విచ్చేసిన వారికి తీర్థ ప్రసాదములు పంపిణీ చేసినారు.

## అక్రమ కేసులకు భయపడొద్దు



**పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది**

**వైసీపీ సీనియర్ నాయకులు నల్లమోతు మధుబాబుకు మాజీ సీఎం జగన్ హామీ**

**ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ :** తన అభిమాన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలవటం జరిగిందని వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నల్లమోతు మధుబాబు శుక్రవారం ప్రకటలో తెలిపారు. మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్ అక్రమ కేసులో నిర్బంధంలో ఉన్న నేపథ్యంలో జోగి రాజీవ్ కి పూర్తిగా అండగా నిలబడాలని పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని జగనన్న తనకు సూచించడం జరిగిందని తెలిపారు. చంద్రబాబు ఇంటి వద్ద నిరసన తెలపటానికి వెళ్లిన కేసులో 18 రోజులు జైల్లో ఉన్నట్టు... ఇబ్రహీంపట్నం అద్దేపల్లి జనార్ధన్ నకిలీ మద్యం డంపు వద్దకు జోగి రమేష్‌తో పాటు వెళ్ళిన కేసులో తనతో పాటు 15 మందిపై అక్రమ కేసులు నమోదు చేసినట్టు జగనన్నకు వివరించడం జరిగిందని, పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భయపడాల్సిన అవసరం లేదని జగనన్న హామీ ఇచ్చినట్లు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నల్లమోతు మధుబాబు తెలిపారు.

## అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

**బందరు డీఎస్పీ సిహెచ్ రాజా**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామాలలో గాని, పట్టణాలలో గాని రహదారులపై, జన సంచారం ఉండే ప్రదేశాలలో విగ్రహాలను ఏర్పాటు చేస్తే గౌరవనీయ సుప్రీంకోర్టు వారి మార్గ దర్శకాల ప్రకారం వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బందరు డి.ఎస్.పి సిహెచ్ రాజా తెలిపారు. బందర్ సబ్ డివిజన్ పరిధిలో విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ఎలాంటి అనుమతు లు లేవు. కావున ఈ విషయాన్ని ప్రజలందరూ దృష్టిలో ఉంచుకొని పోలీసు వారికి సహకరిస్తూ, సుప్రీంకోర్టు వారి మార్గదర్శకాలు పాటిస్తూ శాంతియుత సమాజ స్థాపనకు భాగస్వాములు అవుతారని తెలిపారు. అలాకా కుండా నియమాలు అతిక్రమించిన ఎడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను పరిశీలించిన ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను శుక్రవారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సంద ర్శించారు. పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన రోడ్లను, బాస్కెట్బాల్ గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ ఫాదర్ డేవిడ్ రాజుతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల నవీనకరనను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల ప్రిన్సిపల్ శిబి ఆంటోనీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే దుర్గాప్రసాద్ (నాని) జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ చిల్లంకుర్తి పిచ్చయ్య శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గళ్ళాతిమోతి,నగర అధ్యక్షులు గడ్డంరాజు,రాష్ట్ర మత్స్యకార వికాస సంఘ కార్యదర్శి మోకా రవి, డివిజన్ ఇంచార్జ్ వాల్లె రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కర్మచారిల వాహనాలకై దరఖాస్తుల గడువు పొడిగింపు

**డిసెంబర్ 20 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం.**

**సఫాయి కర్మచారి వృత్తి దారులకు సబ్సిడీపై మురుగు శుద్ధి వాహనాలు**

**ప్రతి వాహనం పై 14 లక్షల రూపాయల సబ్సిడీ**

**మిగిలిన రూ.17.5 లక్షలు ఋణం గా పొందే అవకాశం**

**జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువత సబ్సిడీపై (4) మురుగు శుద్ధి వాహనాలు పొందేందుకుకై దరఖాస్తు చేసుకునే గడువును 20-12-2025 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ ఎస్ కే ఎఫ్ డీ సి పథకం ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహన వ్యయం 31,67,326 రూపాయలు అని, ఇందులో 14,16,831.50 రూపాయల సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. మిగిలిన 17,50,494.50 రూపాయల మొత్తాన్ని.ఎన్ ఎస్ కే ఎఫ్ డీ సి ఋణంగా పొందవచ్చని తెలిపారు.ఎన్ ఎస్ కే ఎఫ్ డీ సి పథకం కింద 29-11-2023న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులముల ఆర్థిక సహకార సంఘం వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉమ్మడి కృష్ణాజిల్లాకు మంజూరు చేసిన 3000 లీటర్ల సామర్థ్యం గల సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు తిరిగి కేటాయింపు కోసం అందుబాటులో ఉన్నాయని చెప్పారు.గతంలో లబ్ధిదారులుగా ఎంపికై, ఋణాన్ని చెల్లించడంలో విఫలమైన వారి వాహనాలను పథకం షరతుల మేరకు అర్హులైన కొత్త అభ్యర్థులకు మళ్లీ మంజూరు చేస్తామన్నారు. ఆసక్తి, అనుభవం, క్రింది అర్హతలు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు 20-12-2025 లోపు, నేరుగా జిల్లా ఎస్.సి.కార్పొరేషన్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

**అర్హతలు :** 1. 5 మంది కలిసి ఒక గ్రూపుగా ఏర్పడవలెను, 2. గ్రూపులోని ప్రతి సభ్యుడు సఫాయి కర్మచారి వృత్తి దారు అయి ఉండాలి, 3. గ్రూపులో కనీసం ఒకరికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి, 4. వాహనం విలువలో సబ్సిడీని మినహాయించి మిగిలిన ఋణాన్ని 72 నెలసరి వాయిదాలలో ఈ కార్యాలయానికి క్రమం తప్పకుండా చెల్లించాలి. ఒక్కో వాయిదా రూ. 33,064/- గా నిర్ణయించబడింది. ఇతర వివరాలకు 9652057244 నంబర్ ను సంప్రదించాలని చెప్పారు.

# ఆదిత్య డిగ్రీ కాలేజీలో రక్తదాన శిబిరం - అతిథుల ప్రశంసలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న రక్తదాన శిబిరం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపిచంద్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపిచంద్ మాట్లాడుతూ,రక్తదానం ఆరోగ్యానికి మంచిదే కాక, ఇతరుల ప్రాణాలను కాపాడగల గొప్ప సేవ. విద్యార్థుల స్పందన అభినందనీయం అన్నారు. పి వి ఫణి కుమార్ మాట్లాడుతూ, రక్తదానం అంటే ప్రాణదానం. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజ అభ్యున్నతికి ఎంతో ఉపయోగకరం అన్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి డా. శ్రీవాణి మాట్లాడుతూ, రక్తం కృత్రిమంగా తయారు చేయలేము. ఒక యూనిట్ రక్తం అనేక మంది ప్రాణాలకు ఉపయోగపడుతుంది. విద్యార్థులు ఇలా ముందుకు రావడం ఎంతో చక్కని విషయం అన్నారు.కాలేజీ ప్రిన్సిపాల్ వి. నరసింహారావు మాట్లాడుతూ,మా ఆదిత్య డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా బోధిస్తాం. ఈ రక్తదాన శిబిరం మా విద్యార్థులలో ఉన్న సేవాస్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను తయారు చేయడం మా లక్ష్యం. ఎన్ఎస్ఎస్ యూనిట్ మా కాలేజీ బలమైన ఆస్తి. ప్రతీ సంవత్సరం సేవా కార్యక్రమాలను విస్తరించి మరింత మంది విద్యార్థులను వాటిలో భాగస్వాములను చేస్తాము. భవిష్యత్తులో ఈ కార్యక్రమాలను మరింత పెద్ద స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.” అన్నారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.బాపూజి మాట్లాడుతూ, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతా భావం, సానుభూతి, సేవా లక్షణాలను పెంపొందిస్తాయి. సమాజానికి సేవ చేయగల మనస్తత్వం విద్యార్థుల్లో ఉండాలి. ఆదిత్య గ్రూప్ ఎప్పుడూ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పఠాన్ హాజ్, అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జైనబ్ సమన్వయంతో విద్యార్థులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు.

# దేవరపల్లిలో అసంబద్ధంగా జరుగుతున్న డ్రైయిన్ నిర్మాణం

**జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు పై స్పందించిన అధికార యంత్రాంగం**







**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** దేవరపల్లి కి విచ్చేసి డ్రెయిన్ నిర్మాణాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించిన పంచాయతీరాజ్ ఆర్.డబ్ల్యూ.ఎస్ డి.ఈ.ఈ వి.సత్యనారాయణ పరిశీలనలో నిర్మాణరీతిలో తప్పులు ఉన్నాయని ప్రాథమికంగా నిర్ధారించిన పి. ఆర్. అధికారులు.రెవెన్యూ, పోలీసు శాఖల సహకారంతో అక్రమణలను తొలగించి సక్రమంగా నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలకు ఉపక్రమించారు. తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామంలో సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో జిల్లా పరిషత్ ఆర్.డబ్ల్యూ.ఎస్.నిధులతో ఇటీవల డ్రైయిన్ ల నిర్మాణాన్ని పంచాయతీరాజ్ ఆర్.డబ్ల్యూ.ఎస్.శాఖ చేపట్టడం జరిగింది. ఇక్కడ దేవర ఆలయం రోడ్డు లోజరుగుతున్న నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, బజారు ఆక్రమణలకు గురైనా వాటిని పరిగణలోకి తీసుకోకుండా కొందరి ఆక్రమణదారులకు అనుకూలంగా డ్రైన్ నిర్మాణం సాగుతోందంటూ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర కో కన్వీనర్, సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ జిల్లా యంత్రానికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ అంశంపై స్పందించిన పంచాయతీరాజ్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. శుక్రవారం ఉదయం దేవరపల్లి గ్రామానికి వచ్చిన పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి..సత్యనారాయణ,ఏ.ఈ సి.హెచ్.సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి మురారి, రవికుమార్ లతో కలిసి ఫిర్యాదు లో పేర్కొన్న డ్రైయిన్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో నిర్మాణం అసంబద్ధంగాను, ఆక్రమణలు తొలగించకుండా అస్తవ్యస్తంగా జరుగుతోందని ప్రాథమికంగా నిర్ధారించారు.దీనిపై చర్యలు తీసుకునేందుకు నిర్ణయిస్తూ తోట్లవల్లూరు మండల తాసిల్దార్ ను, పోలీసు అధికారులను కలిసి ఆక్రమణ తొలగింపు అంశంలో శాఖల సమన్వయం తీసుకుని ముందుకెళ్ళేందుకు ఆలోచన చేసినట్టు ఈ సందర్భంగా జంపాన శ్రీనివాస్ గౌడ్కుపంచాయతీరాజ్ ఆర్.డబ్ల్యూ.ఎస్.డి.ఈ.ఈ. సత్యనారాయణ తెలియజేశారు.దేవరపల్లి గ్రామంలో అధికారులు పరిశీలన సందర్భంగా తోట్లవల్లూరు మండల జడ్పిటిసి సభ్యులు జొన్నల రామ్మోహన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజలతో కలిసివచ్చి సమస్యను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జంపాన శ్రీనివాస్ గౌడ్ వెంట యు.ఎఫ్ ఆర్.టి.ఐ. కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, పమిడిముక్కల మండలం కన్వీనర్ సాకే రాములమ్మ, సహా.చట్టం కార్యకర్తలు ఆర్.రాధాకృష్ణ, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విన్నకోటలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడ్లవల్లేరు డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగిన తనకు ప్రజా సమస్యలపై అవగాహన ఉందని సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ గ్రామాన ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు..ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించిన ఎమ్మెల్యే రాము ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజా దర్బార్లో పాల్గొన్న విన్నకోట పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సమస్యలపై 119 అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. ముందుగా గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో రూ.11 లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ప్రజా దర్బార్లో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పి జే ఆర్ ఎస్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు జవాబుదారీ తరంగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతాంగానికి మేలు చేసే విధంగా గతంలో ఎన్నడు లేని విధంగా ప్రత్యేక రైల్వే బోగీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలించడమే కాకుండా, కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసామని ఎమ్మెల్యే రాము చెప్పారు. గత ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను గాలికి వదిలేస్తే, రైతులకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వ హయాంలో రూ.80 లక్షల నిధులతో గుడ్లవల్లేరు మండలంలోని కె.వి కెనాల్, పోల్ రాజ్ డ్రైన్ల అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు చెప్పారు. విన్నకోట గ్రామంలో రూ.36 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, రూ,రూ.63 లక్షలతో విన్నకోట సుబ్బు చెరువు రోడ్డు నిర్మాణం, రూ.11 లక్షలతో మండల పరిషత్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేసినట్లు చెప్పారు. అతి త్వరలో రూ.44లక్షలతో కమ్యూనిటీ హాల్, 10 లక్షతో మైక్రో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, రూ.2.50కోట్లతో విన్నకోట గుడ్లవల్లేరు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని భవిష్యత్తులో చేపట్టబోయే పనులతో కలుపుకొని గ్రామంలో రూ.4 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా మార్క్ ఫెడ్ అధ్యక్షుడు బండి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, డిసి ఆంజనేయులు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, ఎంఆర్వో లోకరాజ్, ఎంపిడిఓ ఇమ్రాన్, అగ్రికల్చర్ ఏఓ అనిల్, కూటమి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అడుసుమిల్లి చిట్టిబాబు, డిసి మల్లిపెద్ది సుబ్రమణ్యం, పోలవరం వెంకట్రావు, కొడాలి రామరాజు, కాగిత నరేంద్ర, గరికపాటి రాంబాబు, వెంకటేశ్వరరావు, బాలాజీ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూనపురెడ్డి కృష్ణ, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, తోట మల్లికార్జునరావు, గోవాడ శివ, బుల్ల కింగ్, గ్రామ కూటమి నాయకులు కోటప్రోలు ఆదిమూర్తి, పేర్ని వెంకటేశ్వరరావు, బాబురావు, కూనపురెడ్డి వెంకటేశ్వరరావు, నాగరాజు, అబ్దుల్ రహల్లా, అబ్దుల్ ఖాసిం, పొనుగుపాటి జోషి, మహమ్మద్ రజవుల్లా, శేషం కేశవ, ఏనుగుల బాలకృష్ణ, సూరిశెట్టి హరిబాబు, కూనపురెడ్డి దామోదరావు, శ్రీనివాసరావు, ఎస్.జగన్నాధరావు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నృత్య శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**మొవ్వ మేజర్ న్యూస్:** కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కేంద్ర సంగీత నాటక అకాడమీ డైరెక్టర్ కళా రత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే నృత్య శిక్షణ తరగతులను అకుంఠిత దీక్షతో అభ్యసించి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. కూచిపూడిలోని మొవ్వరోడ్డులో గల శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో మూడు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా తరగతులను శుక్రవారం సర్పంచ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, శ్రీ గంగా బాల త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ఉపాధ్యక్షులు పసుమర్తి నారాయణమూర్తి, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు కొండవీటి అమర బాలేశ్వరరావు, నాట్యాచార్యులు జగన్నాథరావు, డాక్టర్ వసంత్ కిరణ్ తో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులకు చక్రవర్తుల పవన్ కుమార్, నిహారిక చౌదరి సహకారమందిస్తున్న ఈ తరగతులలో కూచిపూడి నాట్య సాంప్రదాయ ప్రార్ధన "అంబాపరాకు- దేవి పరాకు"అంశాన్ని విద్యార్థులకు బోధించారు. అలాగే డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి నృత్యీకరణలో రూపొందించిన కీర్తిశేషులు బెంగళూరు రామ్మూర్తి రచించిన కృతి,"సంగీత సామ్రాజ్య సంచారిణి"కీర్తనను విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. అదేవిధంగా కూచిపూడిచరిత్ర-పరిక్రమణ అంశాన్ని సిద్ధాంతంగా బోధించారు. రామలింగ శాస్త్రిభార్య డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని ఆధ్వర్యంలో సంగీత శిక్షణ ను ప్రారంభించారు.

# చిత్రం గ్రామంలో 7-రోజుల ఎన్ఎస్ఎస్ శిబిరం విజయవంతం







**గుడ్లవల్లేరు డిసెంబర్ 12 మేజర్ న్యూస్:** వి వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, గుడ్లవల్లేరు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం చిత్రం గ్రామంలో విజయవంతంగా పూర్తయింది. ఈ ప్రత్యేక శిబిరం 05-12-2025 నుండి 11-12-2025 వరకు నాలుగవ సంవత్సరం విద్యార్థులచే నిర్వహించబడింది. ఈ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా 1వ రోజు గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. 2వ రోజు గ్రామంలోని తల్లి దండ్రులు, విద్యార్థులకు డ్రాప్అవుట్ లపై అవగాహన కల్పించారు. 3వ రోజు ప్రజలకు మద్యం సేవనం, పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. 4వ రోజు - అత్యవసర సేవల ఫోన్ నంబర్లు ఇంటింటా పంచడం విద్యార్థులు ఇంటింటికి వెళ్లి అత్యవసర సేవల సంబంధిత నంబర్లను చెబుతూ విజ్ఞప్తి చేశారు. 5వ రోజు - డిజిటల్ అవగాహన కార్యక్రమం డిజిటల్ పేమెంట్స్, ఆన్లైన్ సర్వీసుల వాడకంపై గ్రామస్తులకు శిక్షణ ఇచ్చారు. 6వ రోజు - గ్రామ సర్వే గ్రామంలోని ప్రాథమిక సౌకర్యాలు, ఆరోగ్య సమాచారంపై సర్వే చేపట్టారు. 7వ రోజు - సేఫ్ మెడికేషన్ అవగాహన మందుల సరైన వినియోగం, కాలపరిమితి, స్వీయచికిత్స ప్రమాదాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. ఎల్. వినోద్ కుమార్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు అభినందిస్తూ, విద్యార్థుల సేవాభావాన్ని ప్రశంసించారు.



## విజేతలైన విద్యార్థులను అభినందించిన విద్యా కుటుంబం

**మొవ్వ మేజర్ న్యూస్ :** ఉయ్యూరు ఏజీ &ఎస్ జి కళాశాలస్థాపించి50 సంవత్సరాలు నిండిన సందర్భంగా నిర్వహించిన రజతోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడాపోటీలలో మొవ్వ పిఎం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలలో రెండవ స్థానంలో విజయం సాధించి నగదు బహుమతిగా పదివేల రూపాయలు చొప్పున 20 వేల రూపాయలు సాధించిన విద్యార్థుల బృందాన్ని, వారికి శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఉమాశ్రీ,, ఎస్.ఎం.సి. కమిటీ చైర్మన్ జె. బాబురావు, కృష్ణా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ వేమూరి పరిశుద్ధ రాజు, విశ్రాంత ప్రధా నోపాధ్యాయులు మండవ నీలవేణి, తదితరులతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## దివ్యాంగునికి ట్రై సైకిల్ అందించిన ఎమ్మెల్యే



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దోసపాడు శివారు తమలంపాడు గ్రామంలో దివ్యాంగుడైన సోమన మణికుమార్ కు బ్యాటరీ ఛార్జింగ్ ట్రై సైకిల్ ను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ జె.విమాదేవి, పార్టీ నాయకులు గుండపనేని శ్రీనివాసరావు (స్వామి)లతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

### మహిళలు ఏర్పాటు చేసిన కొర్రమీను చేపల పెంపకం యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని దోసపాడు శివారు తమలంపాడు గ్రామంలో సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ (సి ఏ ఎస్) ద్వారా కొర్రమీను చేపల పెంపకం షెడ్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. దీనిలో భాగంగానే ఎస్సీ, బీసీ మహిళలకు 75 శాతం సబ్సిడీపై కొర్ర మేను చేపల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం గ్రామంలోని డ్వాక్రా మహిళలు 4.40 లక్షల రూపాయలను వినియోగించి, 20 సెంట్ల స్థలంలో ఈ షెడ్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చేపల పెంపకం ద్వారా సుమారు 8 నెలల్లో దాదాపు 2.5 లక్షల రూపాయల ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది ఉపయోగించుకుని ఆర్థికంగా ముందుకు రావాలని కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, వెలుగు ఏపిఎం మహంకాళి రావు, తహసిల్దార్ శ్రీను నాయక్, ఎంపిడిఒ జె.రమాదేవి లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగా పురం గ్రామంలో సిబిసిఎన్ సి కళ్యాణ మండపంలో జరిగిన మునిపల్లి నరసింహారావు కుమారుని వివాహ వేడుకలలో పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి నరసింహారావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు కేశినేని ఫౌండేషన్ అండగా వుంటుంది



**విజయవాడ మేజర్ న్యూస్ :** మహిళలు స్వయం సమృద్ధి దిశగా ముందుడుగే వేయాలని, అందుకు కేశినేని ఫౌండేషన్ ఎల్లప్పుడు సహకారం అందిస్తుందని కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ తెలిపారు. ఎంపీ కేశినేని శివ నాథ్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డిలో డిసెంబర్ 8 నుంచి 12 వరకు ఐదు రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. శిక్షణ పొందిన వారిలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 61 మంది ఎస్.హెచ్.జి మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ వారిని కలిసి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈమేరకు ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. హ్యాండ్ మేడ్ పేపర్ ప్రొడక్ట్స్, హెూమ్ బెస్డ్ ప్రొడక్ట్స్‌లో ఐదు రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్స్ అందించారు. ఆ మహిళలందరితో మాట్లాడి శిక్షణలో భాగంగా ఏమి నేర్చుకున్నారో అడిగి తెలుసుకున్నారు. తమ జీవనోపాధి పెంచేందుకు ఇలాంటి అవకాశం ఇంతవరకు ఎవరు కల్పించలేదంటూ కృతజ్ఞతలు తెలిపారు. తమకి రూపాయి ఖర్చు లేకుండా శిక్షణ ఇప్పించిన కేశినేని ఫౌండేషన్, ఎంపీ కేశినేని శివనాథ్‌లను జీవితాంతం గుర్తు పెట్టుకుంటామన్నారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ హ్యాండ్ మేడ్ పేపర్ ప్రొడక్ట్స్, హెూమ్ బెస్డ్ ప్రొడక్ట్స్‌లో శిక్షణ పొందిన మహిళలు గ్రామాల్లో ఇంకొంత మంది మహిళలకు కూడా శిక్షణ ఇచ్చి...ఒక యూనిట్ మొదలు పెట్టాలన్నారు. ఆ యూనిట్ లో తయారు చేసే వస్తువులకు అవసరమైన మార్కెటింగ్ సహకారం అందిస్తామన్నారు. శిక్షణ పొందిన మహిళలకు స్వయం సమృద్ధి, ఆర్థిక స్వాతంత్ర్యం పొందే దిశగా అడుగువేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే వారి కుటుంబాలే కాదు... సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికో పారిశ్రామిక వేత్త వుండాలన్న ఆశయంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వారి స్పూర్తితోనే ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ ఇప్పించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, ప్రొఫసర్ డాక్టర్ కతిరేషన్,ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ, గాంధీ హ్యాండ్ మేడ్ పేపర్ యూనిట్ అధికారి జె.రవీంద్ర, ఉత్తమ్ ఇండస్ట్రీస్ అధికారి మానస లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలు పరిష్కరించాలి



**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** కిడ్నీ వ్యాధి భారి నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ, గిరిజన సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద వ్యాధి గ్రస్తులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ 2017 వ సంవత్సరం నుండి కిడ్నీ వ్యాధిని పూర్తిగా నివారించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు అరకొర పనులు చేస్తున్నాయి కాని పూర్తిగా నివారణకు చర్యలు తీసుకోలేదని అన్నారు. మూడు సంవత్సరాలక్రితం ప్రారంభించి న కృష్ణా వాటర్ పైప్ లైన్ పనులు ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ప్రభుత్వాలు మారిన వాగ్దానాలు మిగులుతున్నాయి కాని కిడ్నీ మరణాలు అరికట్టలేదని అన్నారు. ఒక్క నెల రోజుల్లో మండలం లో 20 మంది కిడ్నీ వ్యాధి తో చనిపోయారని అన్నారు.ఈ ప్రాంతం లో కిడ్నీహాస్పిటల్ పెడితే ప్రజల కు అందుబాటులో ఉంటుందన్నారు. వ్యాధిని ప్రారంభం లోనే గుర్తించి మందులు వాడితే పూర్తిగా నయమవుతుంది అన్నారు. మండలం లో అందరికి స్క్రీనింగ్ టెస్టులు చేసి మందులు, పౌష్టిక ఆహారం అందించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కిడ్నీ వ్యాధి ఉన్న వారందరికీ 10 వేలు పెంక్షన్ ఇవ్వాలని,డయాలసిస్ చేయించు కుంటున్న వాళ్ళకి 20 వేలు పెంక్షన్ ఇవ్వాలని, వ్యాధి తో చనిపోయిన అందరికి కార్పొరేషన్ల నుండి ఆర్థిక సాయం అందించాలని, ఎక్సగ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం తాసిల్దార్ కు అందించారు. డిమాండ్స్ పరిష్కారం చేయకపోతే కిడ్నీ బాధితులు తో కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా లో సిపిఎం పార్టీ ఏ కొండూరు మండలకార్యదర్శి పి ఆనందరావు, సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరావు, గిరిజన నాయకులు మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ నాయక్, భూక్యా బిచ్చా, జమలమ్మ, బరోత్ కేవల, డి చిన్న లక్ష్మారెడ్డి, ఎస్ ఆనందరావు, బాలు, కిడ్నీ బాధితులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం

**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం కళాశాల ఐక్యూఎఎస్, పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎల్. వి. కృష్ణా రావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి. శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించాలని, తల్లిదండ్రులుగా మీ పిల్లలు ఎలా చదువుతున్నారు, ఎలా ఎగ్జామ్స్ లో పాస్ అవుతున్నారనే విషయాలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకోవాలని తల్లిదండ్రులను సూచించారు. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ టి. శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కళాశాల స్థాపనకు గ్రామ ప్రముఖులు ఎంతో కృషి సల్పారని, విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకు ని తల్లి దండ్రులకు, అధ్యాపకులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థులు కళాశాల ఆవరణంలో క్రమశిక్షణతో మెలగాలని ఇతర కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని శ్రీకాంత్ విద్యార్థులకు సూచించారు. కళాశాలలో విద్యార్థులకు సాంకేతిక శిక్షణలో భాగంగా స్కిల్ నైపుణ్యాల పెంపునకు పీఎం ఉష ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎల్. వి. కృష్ణారావు మాట్లాడుతూ తల్లిదం డ్రులు విద్యార్థుల విషయంలో శ్రద్ధ కలిగి ఉండాలని వారు భవిష్య త్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వారి పట్ల వ్యవహరించాలని తెలిపారు. కళాశాల అధ్యాపకులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు అవనిగడ్డ మండలంలో విద్యుత్ అంతరాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నేడు అవనిగడ్డ పరిసర ప్రాంతాలలో కొంతమేర విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి ఏ సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు

**మంత్లీ షెడ్యూల్ లో భాగంగా అవనిగడ్డ మండలం నాగాయలంక**

రోడ్ లో గల కొత్త సబ్ స్టేషన్ మెయింటినెన్స్, కొత్త సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి అవనిగడ్డ -4 ఫీడర్ యొక్క విద్యుత్ లైన్లపై వాలిన చెట్లకొమ్మలను ట్రిమ్ చేయటం కొరకు కొత్త సబ్ స్టేషన్, అవనిగడ్డ గ్రామంలోని 2వ వార్డులో కొంతమేరకు 3,4,5,6,7,8,9, వ వార్డులలో పూర్తిగా, బందలాయి చెరువు, ఎడ్లలంక, గుడివాకవారిపాలెం, వేకనూరు, తుంగలవారిపాలెం, కొత్తపేట, రామకోటిపురం, తిప్పపాలెం గ్రామములలో గృహ అవసరాలకు వ్యవసాయ మోటార్లకు ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ అంతరాయము కలుగును కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరిం్షలని కోరారు.

## గుడ్లవల్లేరులో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 12 :**గుడ్లవల్లేరు గ్రామంలో ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ ఎలీషారావుల ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో పారిశుధ్య నివారణ చర్యలు జరిగిస్తున్నారు. శానిటరీ సిబ్బంది చెత్త తొలగింపు, డ్రైనేజీల మురుగు పారుదల పనులు చేపట్టారు. గ్రామం చుట్టూ వ్యర్థాల నిల్వ తగ్గించి, పరిశుభ్రతను పెంపొందించే లక్ష్యంగా ప్రతి ఉదయం 5 గంటల నుండే పారిశుద్ధ్య సిబ్బందితో ఈ చర్యలు చేపడుతున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెత్త బండి వారికి అందజేయాలని ఆయన గ్రామస్థులకు సూచించారు.

## శ్రీ పైడమ్మ అమ్మవారికి నేడు తెప్పోత్సవం





**పెడన,మేజర్ న్యూస్ :** గ్రామ దేవత కొలిచిన వారి కొంగుమంగారమైన శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నేటితో 10 వ రోజుకు చేరుకున్నాయని, అమ్మవారికి శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి గోవాడ వెంకట కృష్ణారావు, వంశపార్యం పర్య ధర్మకర్త చైర్మన్ దాసు వాయునందన రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం 9వ రోజు కాబట్టి ఎంతో ప్రీతికరమైన రోజు కావడంతో భారీగా శిడిబండి రూపాల్లో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారు జామున నుండి ఆలయానికి భక్తులు బారులు తీరారు. భారీగా వచ్చే భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు అమ్మవారి గుడి చుట్టూ కోళ్లను గొర్రెపోతులను తిప్పుతూ బంధుమిత్ర కుటుంబ సమే తంగా సహబంతి చేశారు. దీంతో పట్టణమంతా సందడి వాతావరణం నెల కొంది. జాతర మహోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి ఆలయం వెనుక గల కొలనులో తెప్పో త్సవ కా ర్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ జఫ్ఫా కార్యక్రమానికి పోలీసు వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని కార్యనిర్వాహణ అధికారి తెలిపారు.

## ముగిసిన జాతీయ సేవా పథకం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** వ్యవసాయ కళాశాల బాపట్ల వారు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఘంటసాల గ్రామంలోని శ్రీ సాయి మినీ కళ్యాణమండపం ప్రాంగణంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సభ ముగిసింది. ఈ ముగింపు లో కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆర్గనైజర్ డాక్టర్ సి. సంధ్యారాణి, ప్రిన్సిపల్ రిప్రజెంటేటివ్ డాక్టర్ ఏ.జే సువర్ణ లత, నరసరావుపేట విద్యార్థుల ప్రోగ్రాం ఆర్గనైజర్ డాక్టర్ జి. విజయ్ కుమార్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రె పాటి. రామకృష్ణ, గ్రామ సర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ, ఆదర్శ రైతు అయినంపూడి విజయ్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులు తమ సందేహాలను తెలుపగా డాక్టర్ డి.సుధారాణి సందేహాలను నివృత్తి చేశారు. మినుము సాగులో కాండం గజ్జి, బంగారు తీగ యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. మినుములో విత్తన శుద్ధి కొరకు ట్రైకోడెర్మ విరిడి పొడి మందును కేజీ విత్తనానికి 10 గ్రా చొప్పున కలుపుకుని విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. మొక్కలు చనిపోతుంటే మెటలాక్సిల్ ం మాంకోజెబ్ మందును 400 గ్రా. ఎకరానికి చొప్పున పిచికారీ రూపంలో కాకుండా నేలను తడిచేలా చూసుకోవాలని తెలిపారు. బాపట్ల నుంచి వచ్చిన ప్రొఫెసర్స్ అందరూ విద్యార్థులను రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అందరికీ సర్టిఫికెట్స్ అందజేయబడినవి.

## ఇరిగేషన్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మరణం బాధాకరం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నీటిపారుదల శాఖలో ఏఈ గా విధులు నిర్వహిస్తున్న పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆకస్మిక మరణం చాలా బాధాకరమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పులిగడ్డలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధులలో అంకితభావంతో పనిచేస్తూ వెంకటేశ్వరరావు అందరి మన్ననలు పొందారన్నారు.అతని మరణం కుటుంబ సభ్యులతో పాటు ఇరిగేషన్ శాఖకు తీరనిలోటని అన్నారు. కుటుంబ సభ్యులకు సురేష్ బాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల పరిషత్తు వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు తదితరులు వెంకటేశ్వరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్లో విచిత్ర వేషధారణ పోటీలు





కృష్ణలంక, మేజర్ న్యూస్ : స్థానిక బాలాజీనగర్ రవీంద్ర భారతి పబ్లిక్ స్కూలులో చిన్నారుల విచిత్ర వేష ధారణ పోటీల్లో ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో నర్సరీ క్లాసు నుండి 2వ తరగతి వరకు విద్యార్థులు చిత్ర, విచిత్ర వేషధారలను ధరించి అందరిని ఆకట్టుకున్నారు. పౌరాణిక పాత్రలు, రైతు, సైనికుడు, రక్షకభటుడు, ఆరో గ్య అనారోగ్య ఆహారపు వేషధారణ, సోషల్ మీడియా, భిన్నత్వంలో ఏకత్వం, ఆన్ లైన్ ద్వారా డబ్బును సంక్తరిం చటం, పంపించటం వంటి వేష ధారణలు బాగా ఆకట్టు కున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి అభ్యక్షత వహిం చగా రవీంద్రభారతి విద్యా సంస్థలు ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరక్టర్ వీరమాచనేని శాంతి ముఖ్య అతిధు లుగా పాల్గొన్నారు. సామాజిక, రాజకీయ, ఆధ్యాత్మిక అంశాలతోపాటు, విభిన్న అంశాలపై చిన్నారులు చేసిన వేషధారణ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వేష ధారణ ద్వారా చిన్నారులు వ్యక్తీకరించిన సందేశాలు ప్రశంసనీ యమని, ఇది కేవలం వినోదానికి కాకుండా విలువలు నిర్మాణానికి దోహదం చేస్తాయని ఛైర్మన్ వంశీకృష్ణ పేర్కొన్నారు. జోనల్ హెడ్ సరళ, అకడమిక్ హెడ్ రమా దేవి, జాబిల్లి హెచ్.ఓ.డి. కిరణ్, పాఠశాల




పిన్సిపాల్ జ్యోతి నిర్వహణలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో పాల్గొనడంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఉల్లాసవంతంగా 'హ్యాపీ క్లబ్'



కృష్ణలంక, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో సామాజిక అనుసంధానం, సభ్యుల ఆనందం, మెరుగైన జీవన నాణ్యతను అందిచడమే ప్రదాన ఉద్దేశంగా 'హ్యాపీ క్లబ్' అనే వినూత్న కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతివ్యక్తి జీవితంలో సంతోషాన్ని, ఉత్సాహాన్ని నింపి, వారి శ్రేయస్సును మెరుగుపరచడం, సామాజిక బంధాన్ని పెంపొందించడం, మానసిక ప్రశాంతత, మానసిక ఆరోగ్యం, వృద్ధులకు మేలు, పనిలో ఉండే ఒత్తిడి నుండి ఉపశమనం పొందడం, పాజిటివ్ ఆలోచనలు, సృజనాత్మక భావాలు పెంపొందించడం, నైపుణ్యాల అభివృద్ధి, సానుకూల వాతావరణం సృష్టి, ప్రేరణ, వినోదం, ఆటలు, పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా చేయడం, యోగా మొదలైన అంశాలు మన దైనందిన జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి సహకరిస్తాయి. ఒంటరితనాన్ని దూరం చేసి,



ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడుతాయి. మానసిక ప్రశాంతత ఆనందమయంగా, ఆరోగ్యమయంగా జీవనం మూర్చడమే ప్రధాన ఉద్దేశంగా నిర్వహించే వినూత్న కార్యక్రమం "హ్యాపీ క్లబ్"అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు పజిల్స్, బ్యాలెన్సింగ్ బాల్స్, హౌసీ, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, డాన్స్, ర్యాంప్ వాక్ మొదలైన ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొని, వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం యం.మురళికృష్ణ, ఆర్.వి. జె.రాజేష్ బాబు, కోఆర్డినేటర్ సి.హెచ్.సురేష్ బాబు, జోనల్స్, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారి ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు.





# చేనేత కళకు చేయూత.. వస్త్ర వైభవానికి ఉత్తేజం

■ హస్తకళా నైపుణ్యానికి వేదిక ఇండియన్ సిల్క్ గ్యాలరీ ■ సిల్క్ ఎక్స్‌పోను ప్రారంభించిన కేశినేని జానకీ లక్ష్మి





**విజయవాడ, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** భారతీయ చేనేత కళకు చేయూతనిస్తూ వస్త్ర వైభవానికి కొత్త ఉత్తేజమిస్తూ ఎంతోమంది కళాకారులు తమ కళా నైపుణ్యంతో రూపొందించిన పట్టు వస్త్రాలకు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వేదికైందని, నేత కళాకారులే నేరుగా అమ్మకాలు నిర్వహించడం ద్వారా బయటికంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వస్తున్నాయని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. కేంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఆధ్వర్యంలో స్థానిక ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సిల్క్ ఎక్స్‌పోను శుక్రవారం పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకీ లక్ష్మి ప్రారంభించి పట్టు వస్త్రాల స్టాళ్లను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగర వస్త్ర ప్రియులను అలరించేలా ఏర్పాటుచేసిన ఎక్స్‌పోతో బెనారస్, పశ్చిమబెంగాల్ బొటిక్ ఐటెమ్స్, టస్సార్ కాంత, చందేరి, కోటా, రాజ్‌కోట్ పటోలా, గద్వాల్, కళంకారి, కాంచీపురం, వెంకటగిరి, ఉప్పాడ జాంధానీ.. ఇలా వివిధ కళాత్మక వస్త్రాలను ఒకే వేదికపై వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. సిల్క్ ఎక్స్‌పో ద్వారా భారతీయ సంప్రదాయ వస్త్రాల వైభవం నగరవాసులను అలరించనున్నదన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిర్వాహకులు, సెంట్రల్ సిల్క్ బోర్డు విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రదర్శనకు పెద్దఎత్తున వస్త్ర ప్రియులు తరలివస్తారని.. 100 శాతం చేనేత వస్త్ర ఉత్పత్తులకు ఇది వేదిక అని తెలిపారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వంటి పండగల నేపథ్యంలో ఈ ప్రదర్శన నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో ఒక్కో ప్రాంత కళాకారులది ఒక్కో అద్భుత శైలి అని.. అన్ని ప్రాంతాల కళాకారుల చేతిలో తయారైన వస్త్రాలను ఒకేచోట అందుబాటులో ఉంచడం ద్వారా ఆయా ప్రాంతాల నేత కళాకారులను ప్రోత్సహించడంతో పాటు వస్త్ర ప్రియులకు తక్కువ ధరల్లో మంచి వస్త్రాలను అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇలాంటి వస్త్రాలకు మద్దతివ్వడం ద్వారా మన ఘన చేనేత వైభవాన్ని భావి తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు వీలవుతుందన్నారు. 64 స్టాళ్లతో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత పట్టు వస్త్రాలతో కూడిన ఈ ఎక్స్‌పో ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శకులు వీక్షించవచ్చని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత క్లస్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అందరినీ ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలోని రవీంద్ర భారతి విజయవాడ బ్రాంచ్, పాఠశాలలో శుక్రవారం ఫ్యాన్సీ డ్రస్ కాంబినేషన్ పోటీలు జరిగాయి. విజయవాడ రవీంద్ర భారతి విద్యాసంస్థల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు విచిత్ర వస్త్ర వేషధారణలతో అలంకరించటంతో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999